# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 502 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, గురువారం.30.10.2025 పేజీలు : 6 వెల : రూ.4







## జిఓల గోప్యతపై పిల్



నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం పలు జిఓలను బహిరంగపర్చకుండా గోప్యంగా ఉంచుతోందంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. జిఓలను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయాలనే పిల్‌ను విచారించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.


S.S. MINI

సూపర్ మార్ట్ అమ్మబడును

అడ్రస్ : న్యూ ఆరోగ్య హాస్పిటల్ ప్రక్కన, జమ్మిబండ రోడ్, ఖమ్మం.

Contact : 8522822750, 9000005078

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మొత్తం జగానికి ఇంటర్నెట్ దినం.. సగం జగతికి తద్దినం..!



ఈరోజు ప్రపంచ ఇంటర్నెట్ దినోత్సవం..ఇంటర్నెట్ వినియోగంపై ప్రజలలో అవగాహన పెంచేందుకు
ఈ రోజును.. అంటే..
29..అక్టోబర్ తేదీని ఇంటర్నెట్ దినోత్సవంగా జరుపుకుంటారు..
విశ్వవ్యాప్తంగా 5.4 మిలియన్ల
వినియోగదారులు ఉండగా..
ఆ సంఖ్య క్షణక్షణానికి పెరుగుతుంటే ఇంకా
ఇంటర్నెట్ వినియోగంపై
అవగాహన పెంచాల్సిన అవసరం ఏముందని అనుకోవద్దు..
ఈ ఇంటర్నెట్ ఉందే అదో మహాసముద్రం..ఒక్కసారి
మునిగితే దాని నుంచి బయటపడడం కష్టం..
అసలు దాని లోతు తెలుసుకోవడమే దుర్లభం..
ఇంతకీ..నువ్వు..నేను
నిన్న మొన్నటి నుంచి వాడుతున్న
ఈ ఇంటర్నెట్ మొదటగా ఎప్పుడు వాడారో తెలుసా..
1969 లో..అంటే 56 సంవత్సరాల క్రితం ఇదే రోజున..రెండు కంప్యూటర్ల
మధ్య ఇంటర్నెట్ సాయంతో
సందేశాన్ని ప్రసారం చేశారు..
అప్పట్లో ఈ నెట్ వర్క్ నామధేయం..ARPANET.. advanced project
Research agency network.. ఆ రోజున అదిలా ప్రపంచాన్ని శాసిస్తుందని ఊహించారో లేదో గాని..
ఒక మహా విప్లవానికి శ్రీకారం మాత్రం జరిగింది.
అది కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం..
1969 లో..ఇదే రోజు..
ఇంత మహా విప్లవానికి
బీజాలు వేసింది...
ఒక విద్యార్థి..
పేరు..చార్లీ క్లైన్..
అక్కడ అతగాడు
ఒక ప్రోగ్రామర్..
అతడి గురువు..
ప్రొఫెసర్ లియోనార్డ్
క్లెయిన్ రాక్..
సందేశాన్ని పంపిన
ఎస్ డి ఎస్ సిగ్మా 7 హోస్ట్
కంప్యూటర్..అది కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఉంది..
అందుకున్న కంప్యూటర్
స్టాన్ఫర్డ్ రీసెర్చి సెంటర్లో ఉంది..
అక్కడి నుంచి ఇక్కడికి..
ఆ కంప్యూటర్ నుంచి
ఈ కంప్యూటర్ కి ఎలక్ట్రానిక్
సందేశం విజయవంతంగా అందింది..అక్కడ ఆ క్షణాన చోటు చేసుకున్న ఒక ప్రయోగం
ఒక మహా విప్లవానికి
తొలి బీజం..ఇప్పుడు ఇలా ఇంటింటికీ..మనిషి మనిషికీ చేరి..అంతులేని ప్రయోజనాన్ని.. అంతే లేని కీడును తెచ్చి పెడుతోంది..

ఈరోజున ఇంటర్నెట్ లేకపోతే
ప్రపంచమే లేదనే స్థాయి వచ్చేసింది..ఇంటర్నెట్ వల్ల ఏర్పడే సానుకూల ప్రభావాలతో పాటు దుష్ప్రభావాలు...సైబర్ భద్రత..నష్టాలు..కష్టాలు..

మానవ సంబంధాలపై ఇంటర్నెట్ ఎఫెక్ట్..ఇత్యాది అంశాలపై అవగాహన కలిగించడమే ఈ దినోత్సవం ఉద్దేశం..

వాస్తవానికి 1950 లోనే కంప్యూటర్ల వినియోగం మొదలైంది..1960 లో ఆర్పానెట్ వినియోగం మరో ముందడుగు..రాబర్ట్ టేలర్..

లారెన్స్ రాబర్ట్ లకు అమెరికా రక్షణ సంస్థ ప్రాజెక్టుల అభివృద్ధికి పెద్ద ఎత్తున పైకం చెల్లించింది..
అప్పుడలా మొదలైన ప్రయోగాలు..1969 లో మొదటి సందేశం..1980 లో
సూపర్ కంప్యూటింగ్ కేంద్రాలు..1986 లో ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి సౌకర్యాలు సమకూరాయి..1990
నుంచి అందుకుంది జోరు..
అంతర్జాల హోరు..
ఇప్పుడేమో ఇంటింటా ఇంటర్నెట్ విప్లవమే..
ఎస్ ఎం ఎస్..
ఈ మెయిల్..
వాయిస్ ఓవర్..
షాపింగ్..బ్రౌజింగ్..
యూ ట్యూబ్..
సినిమాలు..వినోదం..వార్తలు.. చాటింగులు.. చీటింగులు..
అన్నీ ఇంటర్నెట్లోనే..
జనం బయటి కంటే ఎక్కువగా నెట్లోనే జీవిస్తున్నారు..
కాలం గడుస్తున్న కొద్దీ వేగం పెరిగింది..గూగుల్ ..
వికీపీడియా..యూ ట్యూబ్..
ఇవన్నీ మనిషి జీవితంలో ప్రధాన అవసరాలైపోయాయి..
1 %స్త్రఅఈ/ం% నుంచి 10 %స్త్రఅఈ/ం% వరకు వేగం పెరిగినా చాలడం లేదనే స్థాయి వచ్చేసింది.

ఏ ఉద్దేశంతో మొదలైనా గాని మనిషి ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా మొత్తానికి మొత్తంగా
నెట్టుకి బానిసైపోయాడు..
నెట్టు నెట్టు అంటూ
జీవితాన్ని నెట్టులోనే నెట్టుకొచ్చేస్తున్నాడు..
ప్రోటోకాల్ నుంచి
పోర్నో వరకు..
పెళ్లి చూపుల నుంచి
కాపురాల వరకు..
వ్యాపారాల నుంచి
వ్యవహారాల వరకు..
బేరాల నుంచి
రాయబారాల వరకు..
అట్రాసిటీ నుంచి
పబ్లిసిటీవరకు..
రాస్తూ పోతే..
జగమే నెట్టు మయం..
కొంత అయోమయం..
చాలా మాయం..!
ఇంట్లో..వంటింట్లో..
ఆఫీసులో..ప్రతి ఫేసులో..
కారులో..షికారులో..
నీలో..నాలో..
అందరిలో..
దొడ్లో..బొడ్లో..
సుఖంలో..దుఃఖంలో..
కష్టంలో..కాష్టంలో..
కలిమిలో..లేమిలో..
సర్వాంతర్యామిగా..
కట్టు బొట్టు ఎలా ఉన్నా
ఫోనులో నెట్టుంటే చాలు..
పూర్వం ఆడవాళ్ళు
చక్కగా చీరకట్టుకుని
తచ్చాడేవారు నట్టింట్లో..
ఇప్పుడు నైటీలేసుకుని
తారాడుతున్నారు నెట్టింట్లో..
ఒట్టు తీసి గట్టు మీద
పెట్టొచ్చు గాని..
నెట్టు తీసి ఫోనుని
గట్టు మీద పెట్టి..
గుట్టుగా జీవితాలు గడిపే
రోజులు చెల్లిపోయాయి..
మగాళ్ళేమో..
వైఫ్ లేకపోయినా పర్లేదు గాని
వైఫై లేకపోతే కష్టమనుకుంటున్న
గడ్డు కాలం..
Internet is international..
కలికాలం మొత్తం
కాల్ కాలం..అయిపోయింది..!










# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించిన శంకర్ రెడ్డి

**సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్**







**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సత్యవేడు నియోజకవర్గ వరదయ్యపాలెం మండలం గత మూడు రోజుల క్రితం తెలుగు గంగ కాలువలో బాలుడిని కాపాడబోయి బాలుడితోపాటు గల్లంతయిన వరదయ్యపాలెం కు చెందిన షరీఫ్ మృతి చెందడం తో ఆ కుటుంబం రోడ్డున పడింది... రేఖడితేగాని గాని డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబానికి....

ఇంటి పెద్ద దిక్కు ను కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది... విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి... ఆ కుటుంబాన్ని పరామర్శించారు పార్టీ తరపున భరోసాని ఇచ్చారు...

ఈ సందర్భంగా మీడియాతో శంకర్ రెడ్డి మాట్లాడుతూ... షరీఫ్ మృతి తర్వాత ఆ కుటుంబం ఆవేదన ఏ స్థాయిలో ఉందో.. వర్ణనాతీతం అని, షరీఫ్ పార్టీ కార్యకర్త కాబట్టి పార్టీ దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి కచ్చితంగా ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా పార్టీ ఆదుకునేటట్లు ముఖ్యంగా పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు వారి చదువులకు ప్రత్యేక చొరవ చూపిస్తానని నిలవడానికి కూడా నీడలేని ఆ కుటుంబానికి వెంటనే ఇంటి స్థలాన్ని కేటాయించి ప్రభుత్వం ద్వారా ఇంటిని కూడా మంజూరు చేయిస్తానని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, గౌరవ మంత్రి నారా లోకేష్ అన్న గారి దృష్టికి తీసుకొని వెళ్లి ఇటు ప్రభుత్వం తరఫున అటు పార్టీ తరఫున అన్ని విధాల కచ్చితంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు...

# జిల్లా పరిషత్ హై స్కూల్లో సుమారు 160 మంది టెన్త్ క్లాస్ విద్యార్థులకు పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ....

**దేశభద్రత లోనూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలోనూ పోలీసులు చేస్తున్న ఎనలేని కృషిని తెలియజేయడం జరిగింది**




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం అక్టోబర్ 29 ఈరోజు మధ్యాహ్నం 1:30 నుండి 2:00 వరకు నాగారం జిల్లా పరిషత్ హై స్కూల్లో సుమారు 160 మంది టెన్త్ క్లాస్ విద్యార్థులకు పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ దేశభద్రత లోనూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలోనూ పోలీసులు చేస్తున్న ఎనలేని కృషిని తెలియజేయడం జరిగింది విధి నిర్వహణలో ఎంతోమంది గొప్ప గొప్ప అధికారులు పోలీస్ సిబ్బంది ప్రాణ త్యాగం చేస్తూ ప్రజల ఆస్తి మాన ప్రాణ రక్షణకై, దేశభద్రతకై సేవలు అందిస్తున్నారని వారిని గుర్తు చేసుకోవడము మన కనీస ధర్మమని మరియు వారు చేసిన త్యాగానికి సార్ధకత ఏర్పడాలంటే ప్రతి ఒక్క పౌరుడు కూడా చట్టాలను గౌరవించాలి మంచి మార్గంలో నడవాలని, సమాజ శ్రేయస్సు గురించి పాటుపడాలని తెలియజేయడం జరిగింది. కష్టమొచ్చినా పోలీసు, కన్నీళ్లు వచ్చినా పోలీసు, ప్రమాదాన్ని ఆపాలన్నా పోలీసు, ప్రయాణం సాఫీగా జరగాలన్న పోలీసు, వర్షం వచ్చినా పోలీసు, వరదలు వచ్చినా పోలీసు , రాత్రి లేదు పగలు లేదు, ఎండా లేదు వానా లేదు, బీద లేదు దనికా లేదు ఎప్పుడైనా ఎవరికైనా ఆపద వచ్చిందంటే ముందుండేది పోలీసు. గుడికైనా బడికైనా ఏ ఆఫీస్ కైనా తాళం వేస్తారేమో కానీ ప్రజల కొరకు సర్వకాల సర్వావస్తల్లోనూ అనునిత్యం పోలీస్ స్టేషన్ ద్వారాలు తెరిచి ఆ సూర్యచంద్రుల్లాగా నిరంతరం శ్రమించేవారు పోలీసులు సాధారణంగా ప్రజలు వృద్ధాప్యంతోను వ్యాధుల కారణంగానూ రోడ్డు ప్రమాదాల కారణంగానో మరి ఇతర కారణాలతో మరణించడం జరుగుతుంది కానీ దేశం కొరకు ప్రజల కొరకు ప్రాణాలర్పించే వారు ఎవరైనా ఉన్నారంటే వాళ్లు కేవలం పోలీసులు మాత్రమే అని పోలీసులు యొక్క గొప్పతనాన్ని వివరించడం జరిగింది. తర్వాత స్టూడెంట్స్ కి ట్రాఫిక్ పోలీసులు యొక్క సేవలు వారి విధులు మరియు ట్రాఫిక్ నియమాల పట్ల కూడా వారికి చక్కగా అవగాహన కల్పించడం జరిగింది....

# గుడ్‌న్యూస్ అంగన్వాడీ నియామకాల ప్రక్రియ వేగవంతం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29**

తెలంగాణ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 14 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. నియామకాలకు ప్రధాన ఆటంకంగా ఉన్న సుప్రీం కోర్టు స్టేను వెకేట్ చేయించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం మంత్రి సీతక్క సమావేశం నిర్వహించి, న్యాయ చిక్కులపై సలహాలు స్వీకరించారు.

# ఏం చేయబోతున్నామో డిసెంబర్ 9వ చెప్తా: సీఎం రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29**

తెలంగాణ సినీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.కార్మిక సంఘాల అసోసియేషన్ కోసం భవన్ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తామని,ఫ్యూచర్ సిటీలో సినీ ఫైటర్స్‌కు శిక్షణ స్థలం కేటాయిస్తామని తెలిపారు.నవంబర్ చివరి వారంలో సినీ కార్మికులతో మాట్లాడి,డిసెంబర్ 9న వారి కోసం చేపట్టనున్న కార్యక్రమాలను ప్రకటిస్తామని అన్నారు.తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీని ఇతర పరిశ్రమలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సీఎం పేర్కొన్నారు.

# మొంథా తుపాన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29**

అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసిన సీఎం వరి కోతల సమయంలో జాగ్రత్తలు.. ధాన్యం,పత్తి కొనుగోలుకేంద్రాల్లో ప్రత్యేకఏర్పాట్లు.. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలపై అధిక ప్రభావం–సీఎం.. లోతట్టు ప్రాంతవాసులను తరలించాలని సీఎం ఆదేశం..ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలుచేపట్టాలి–రేవంత్... చెరువుల దగ్గర ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి... కాజ్‌వేలపై రాకపోకలను నిషేధించాలి–సీఎం... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి–సీఎం

# ఏలేరు ఆధునికీకరణకు కృషి

ఏలేశ్వరం :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏలేరు ఆధునికీకరణకు కృషి చేస్తామని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ అన్నారు. బుధవారం ఆయన బుధవారం ఎంఎల్ఏ వరుపుల సత్యప్రభతో కలిసి ఏలేరు రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను సందర్భంగా సహాయక చర్యలు చేపట్టిన అధికారులను సిబ్బందిని అభినందించారు.

# అనధికార ప్రాక్టీస్: కీసర మండలంలో మూడు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు సీజ్

## టీ.ఎస్.ఎం.సి, డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు కఠిన చర్యలుబీ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు




**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర అక్టోబర్ 29**

తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలు మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సూచనల మేరకు కీసర మండల పరిధిలోని మూడు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను బుధవారం రోజున అధికారులు సీజ్ చేశారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల పేరుతో అనధికార వైద్య ప్రాక్టీస్ నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు ఈ కఠిన చర్యలు తీసుకున్నారు.

సీజ్ చేసిన కేంద్రాలు ఇవే:

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ బృందం సీజ్ చేసిన కేంద్రాలు:

భాస్కర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ (కీసర మండల కేంద్రం)
సుజాత ఫస్ట్ ఎయిడ్ సెంటర్ (కీసర మండల కేంద్రం)
కె.వి. కృష్ణారెడ్డి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ (బండ్లగూడ ప్రాంతం)

తనిఖీలో వెల్లడైన ఉల్లంఘనలు:

గత వారం టీఎస్‌ఎంసీ బృందం ఈ కేంద్రాలపై తనిఖీ నిర్వహించగా, నిర్వాహకులు ఎలాంటి వైద్య అర్హత లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తేలింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఈ కేంద్రాల నిర్వాహకులపై అప్పుడే టీఎస్‌ఎంసీ బృందం ఎఫ్ఐఆర్ బుక్ చేయించింది అని అధికారులు తెలిపారు.

కఠిన చర్యలకు హెచ్చరిక:

టీఎస్‌ఎంసీ ఆదేశాల మేరకు డీఎంహెచ్ఓ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ బృందం బుధవారం రోజున ఈ మూడు కేంద్రాలను అధికారికంగా సీజ్ చేసింది.

ఇలాంటి చట్ట విరుద్ధమైన వైద్య సేవలు చేపడితే, వారిపై కఠిన చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి అనధికార కేంద్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ కి 18 కోట్ల 70 లక్షలు, సదాశివపేట మున్సిపాలిటీ కి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మంజూరు చేయించిన నిర్మల జగ్గారెడ్డి

## సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లకు కలిపి 37 కోట్ల 40 లక్షల కోట్ల రూపాయల మంజూరు త్వరలో ప్రారంభం కానున్న పనులు



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్**

అక్టోబర్ 29 సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లలో పలు అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో జగ్గారెడ్డి 37 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఈ అభివృద్ధి పనులకు సంబంధించి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవల్మెంట్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం జి.ఓ విడుదల చేసింద

సదాశివ పేట మున్సిపాలిటీ లో పనుల వివరాలు:

సి సి రోడ్లు, డ్రైన్ ల నిర్మాణం

సదాశివపేట మున్సిపాలిటీ లోని ఊబ చెరువు సుందరీకరణ కోసం 1.5 కోట్లు

గాంధీ చౌక్ సుందరీకరణ కోసం 50 లక్షలుఅయ్యప్ప టెంపుల్ నుండి పిఎస్ఎంఎల్ వరకు సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్ కోసం 1.6 కోట్లు

... డబుల్ బెడ్ రూం పరిసరాల్లో కనీస సౌకర్యాల కోసం 50 లక్షలుమున్సిపాలిటీ పరిధి లో హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు కోసం 30 లక్షలు

గురు నగర్ కాలనీ లో పార్క్ డెవల్మెంట్ కోసం 50 లక్షలు

సంగారెడ్డి మున్సిపాలిటీ లో చేపట్టబోయే పనులు

విలీన గ్రామాల్లో సి సి రోడ్ల కోసం 2 కోట్ల రూపాయ లు సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లో ఇంటర్నల్ సి సి రోడ్లు 8.26 కోట్లు సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లో వరద నీరు మళ్లింపు కోసం ప్రత్యేక డ్రైన్ ల నిర్మాణం కోసం 5.09 కోట్లు మున్సిపాలిటీ పరిధి లో %జ% పార్క్ ల అభివృద్ధి కోసం 1 కోటి 35 లక్షలు సంగారెడ్డి పట్టణం లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 2 కోట్లు

# తిరువూరు పట్టణంలో 17.వ తేదీ అర్ధరాత్రి జరిగిన అక్రమ మట్టి తోలకాలపై - స్పందించని అధికారులపై చర్యలు తీసుకోగలరా?

**విజయవాడ పార్లమెంట్ సభ్యులు వారు?తిరువూరు శాసనసభ్యులు వారు!**
**ప్రాణ త్రెట్టు ఉన్న ప్రాణాలకు తెగించి – అధికారులకు ఇన్ఫర్మేషన్ ఇస్తే స్పందించని అధికారులు!**
**మీకు చేతనైతే అయితే ఈ అక్రమ మట్టి తోలకల విషయాన్ని వెలికి తీయండి!**
**తిరువూరు నియోజకవర్గ ప్రతిపక్ష – ప్రజాపక్ష నేత – మెహర్ బాబా!**





**తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా నివాస్ న్యూస్:**

అక్టోబర్,30 గత 17వ తేదీ అర్ధరాత్రి జరిగిన అక్రమ మట్టి తోలకాలు విషయముపై ప్రజా ప్రభుత్వ జీతాలు మెక్కుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా కు సహకరిస్తున్న తిరువూరు రెవెన్యూ పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోగలరా విజయవాడ పార్లమెంట్ సభ్యులు – తిరువూరు శాసనసభ్యులు వారు – తిరువూరు పోలీస్ – రెవెన్యూ అధికారులు అడ్డుకొని చేయని పనులను ఒక సామాజ కార్యకర్తగా జర్నలిస్టుగా ప్రాణాలకు తెగించి ఇన్ఫర్మేషన్ తెలిపిన ఫోన్లు స్పందించని అధికారులు! స్పందించలేదు ఈ మట్టి మాఫియా ఎవరో ఈ మట్టి ఈ మట్టి ఎక్కడినుండి వచ్చిందో ఈ విషయంపై అధికారులని నిలదీసి వారిపై చర్యలు తీసుకోగలరా తిరువూరు అసెంబ్లీ శాసనసభ్యులు వారు! వీటికి సమాధానం చెప్పాలని తిరువూరు నియోజవర్గ ప్రతిపక్ష ప్రజాపక్ష నేత మెహర్ బాబా ప్రశ్నించారు.

# తిరుమల చేరిన సంగారెడ్డి స్వాముల పాదయాత్ర





సంగారెడ్డి, అక్టోబర్ 29,నివాస్ న్యూస్...అక్టోబర్ 6న సంగారెడ్డి నవరత్నాలయ దేవస్థానం నుండి సాహితీ రాము గురు స్వామి ఆధ్వర్యంలో తిరుపతి, కాణిపాకం, అరుణాచలం,శబరిమలకు మహా పాదయాత్ర గా బయలుదేరిన స్వాములు సోమవారం తిరుమల చేరుకున్నారు. వెంకటేశ్వర స్వామి దర్శనం పూర్తిచేసుకొని కాణిపాకం, అరుణాచలం మీదుగా శబరిమల వరకు పాదయాత్ర కొనసాగుతుందని సాహితీ రాము స్వామి తెలిపారు.ఇప్పటి వరకు పాదయాత్ర ఆరు వందల యాభై కిలోమీటర్లు పూర్తి చేసుకుందని తెలిపారు.యాత్ర అద్భుతం గా కొనసాగుతుందని స్వాములు ఉత్సాహంగా నడుస్తున్నారని సంగారెడ్డి గురు స్వాములు, మాత స్వాముల ఆశీస్సులు కావాలని రాము స్వామి తెలిపారు.

# సంగారెడ్డిలో ఘనంగా ధన్వంతరి జయంతి



**సంగారెడ్డి: అక్టోబర్ 29 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలను సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం మాట్లాడుతూ... మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అని వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యరంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు ఎం. సాయినాథ్, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వీరన్న, కంది మురళి, కోశాధికారి సత్తయ్య,ప్రచారకార్యదర్శి సుభాష్,కంది ఉపాధ్యక్షులు ఆనంద్ పాల్గొన్నారు.

# చుంచుపల్లి బైపాస్ రోడ్డుపై చెత్త దుర్వాసనతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**నివాస్ న్యూస్ చుంచుపల్లి**

చుంచుపల్లి బైపాస్ రోడ్డులోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలో రోడ్డుపై చెత్త, వ్యర్థపదార్థాలు పేరుకుపోయి కుళ్ళిపోవడంతో తీవ్రమైన దుర్వాసన వ్యాపిస్తోంది. ఉదయం వాకింగ్‌కు వెళ్లే ప్రజలు, స్థానిక పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఈ దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికులు తెలిపిన ప్రకారం ఈ సమస్యపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.చెత్త కారణంగా పరిసరాల్లో దోమలు, ఈగలు పెరిగిపోతుండటంతో ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచే చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులు కోరుతున్నారు.

# ఈత వనాలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి...

**గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్.**



నివాస్ న్యూస్ ప్రతినిధి.వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని పాత పల్లి గ్రామానికి చెందిన ఈత వనాన్ని,కల్లులోట్లను సోమవారం రాత్రి ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గీత కార్మికులు తమ జీవనాధారం కోసం పెంచుకున్న ఈత వనంలో చెట్లకు కట్టిన సుమారు 45 లొట్లను,చెట్లను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడంతో గీత కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు.అసలే గీత కార్మికులకు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉందని,మూలిగే నక్క పై తాటికాయ పడ్డ చందంగా దుర్మార్గులు ఈ విధంగా లొట్లను,చెట్లను ధ్వంసం చేయడం సరి అయిన పద్ధతి కాదన్నారు.కల్లు గీత కార్మికులకు నష్టం జరిగితే సహించేది లేదని,నష్టం చేసే వారెవరైనా ఉపేక్షించకుండా తక్షణమే ఎక్సైజ్ శాఖాధికారులు దుండగులను గుర్తించి శాఖ పరమైన చర్యలు తీసుకుని తగిన శిక్ష విధించి గీత కార్మికులను ఆదుకోవాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.లేదంటే గీత కార్మికులను సంఘటితం చేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# హైదరాబాద్ పీవీ ఎక్స్ ప్రెస్ ప్లై ఓవర్. కారు ప్రమాదం. తక్షణమే మంత్రి.స్పందన



**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

హైదరాబాద్ పివీ ఎక్స్. ప్రెస్. ప్లే.పై కారు ప్రమాదం జరిగింది. రహదారి పై కొద్ది సేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీనిని స్వయంగా మంత్రి వాకిటి శ్రీహరి పర్యవేక్షించారు. ముఖ్యంగా ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళున్న మంత్రి వాకిటి శ్రీహరి ఆ ఘటనను గమనించి, కాన్వాయ్ను ఆపి గాయాలతో కారులో ఉన్నవారి పరిస్థితిని స్వయంగా సమీక్షించి సిబ్బందితో కలిసి ప్రమాదానికి గురైన కారును రహదారి పక్కకు తరలించారు. ట్రాఫిక్ సజావు చేయడానికి మంత్రి వాకిటి శ్రీహరి ట్రాఫిక్ ను సరిచేశారు.ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. మంత్రి పదవీలో ఉన్నా ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి, సేవా స్ఫూర్తిని మంత్రి చర్యలను అందరూ మెచ్చుకున్నారు.

# నారాయణపేట జిల్లా.నవంబర్ 3న డయల్ యువర్ ఎస్పీ



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.నవంబర్ 3న డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకునేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు 0850 6281182 ఈ నంబర్ కు ఫోన్ చేసి. తెలియజేయాలని అన్నారు. ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి
- సింగూర్ డ్యాం మరమ్మత్తు సమయంలో ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రత్యేక ప్రణాళిక
- త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పటాన్చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చేరు: అక్టోబర్ 29 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**





పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు. పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో లసత్వం వహించవద్దని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, పటాన్చెరు ఎమ్మార్వో రంగారావు, పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ విజయ లక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, ఏఈ మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ‘యూనిఫాం లేని పోలీసుల్లా మారండి’ : రాచకొండ సీపీ సుధీర్ బాబు పిలుపు

**అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలిబీ మెరుగైన భద్రతకు ప్రజల సహకారం అవసరం**
**సరూర్‌నగర్ స్టేడియంలో పోలీస్ సంస్మరణ వారోత్సవాలుబీ 2,000 మందికిపైగా హాజరు**





**నివాస్ న్యూస్ రాచకొండ అక్టోబర్ 29**

ప్రజల కోసం నిత్యం సేవలు అందించే పోలీసులకు ప్రతి పౌరుడూ సహకారం అందించాలని, మెరుగైన సమాజ నిర్మాణం కోసం పౌరులే యూనిఫాం లేని పోలీసులవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పిలుపునిచ్చారు. అమరవీరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం సరూర్‌నగర్ స్టేడియంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, కాలనీ వాసులు, స్వచ్ఛంద సంస్థలతో సహా 2,000 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు.

ప్రధాన అతిథుల సందేశాలు

కార్యక్రమానికి ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, మోటివేషన్ స్పీకర్ సుధీర్ సంద్ర, డా. కవిత ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం నింపారు.

సీపీ సుధీర్ బాబు:

రాచకొండ కమిషనరేట్‌లో ప్రతి నిమిషానికి రెండు డయల్ 100 కాల్స్‌ను అటెండ్ చేస్తూ జన భద్రతకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

సీనియర్ సిటిజెన్స్‌కు ప్రత్యేక సహాయం అందించేందుకు ఇంటింటికీ చేరుతున్నామని గుర్తు చేశారు.

ఆపరేషన్ స్మైల్ ద్వారా దేశంలో అత్యధిక బాల కార్మికులను రక్షించిన ఘనత రాచకొండకే దక్కుతుందని పేర్కొన్నారు.

రాచకొండ ఎన్‌బిడబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్గా నిలిచిందని గర్వంగా ప్రకటించారు.



ప్రజల సేవలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల సేవలను ప్రజలు గుర్తించాలని, ఫ్రెండ్లీ పోలిసింగ్‌తో పాటు చట్ట విరుద్ధ చర్యలపై కఠిన వైఖరిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

సుద్దాల అశోక్ తేజ: దేశం ప్రశాంతంగా ఉండటానికి పోలీసులే ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ పోలీసుల పట్ల కృతజ్ఞతాభావంతో ఉండాలని విద్యార్థులకు సూచించారు.

సుధీర్ సంద్ర: విద్యార్థులు సోషల్ మీడియా వ్యసనానికి దూరంగా ఉండాలని, పోలీసుల త్యాగాలను గౌరవించాలని, డ్రగ్స్, గంజాయి, ర్యాగింగ్ వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

అనంతరం పోలీసింగ్, భద్రత, ట్రాఫిక్ తదితర విభాగాలకు సంబంధించిన స్టాల్స్‌ను ముఖ్య అతిథులు సందర్శించి, ఏర్పాట్ల వివరాలను తెలుసుకున్నారు.

హాజరైన ఉన్నతాధికారులు

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ఐపీఎస్, యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు సహా డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆటల కోసం ప్లాట్లు శుభ్రం చేసిన కాలనీ బృంద సభ్యులు



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవి పల్లి మండలం, సంజయ్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సరస్వతి నగర్ కాలనీలో కాలనీవాసులు మరియు విద్యార్థులు కలిసి ముళ్ళచెట్లతో నిండి ఉన్న ఒక ఖాళీ ప్రదేశాన్ని శుభ్రపరిచారు. ఆ ప్రదేశాన్ని విద్యార్థులు తీరిక సమయాల్లో ఆటలాడుకొనే విధంగా అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లలో సమయం వృథా చేయకుండా ఆటల ద్వారా శారీరక వ్యాయామం చేయడమే కాకుండా శ్రమపట్ల ఆసక్తి పెంపొందించుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎస్వీ రాజు, సాయి ప్రసాద్,కృష్ణయ్య, సతీష్ స్థానిక విద్యార్థులు మరియు యువత పాల్గొన్నారు.

## పల్లె పట్టణాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రివర్యులు. వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి.మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

నార్ల మండల పరిధిలోని కుంట గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందుతాయని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

తదుపరి దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద గొప్లాపూర్, మీనగొనపల్లి, బలుసుపల్లి వార్డులలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్ నిర్మాణ పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. ప్రజల ఆరోగ్యాభివృద్ధి, పిల్లల వినోదం, పట్టణాల సుందరీకరణ దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

అదేవిధంగా దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సీసీ రోడ్డు నిర్మాణాలకు కూడా మంత్రి శ్రీహరి శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

ఇక దేవరకద్ర పట్టణంలో తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్ లాకింగ్ బ్రిక్స్ టెక్నాలజీతో నిర్మించిన మోడల్ హౌస్‌ను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాలలో దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇండ్లను రద్దు చేసే ప్రసక్తే లేదుసర్కార్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29**

తెలంగాణ : రాష్ట్రంలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసే ప్రసక్తే లేదని, పేదలు ఇల్లు నిర్మించుకోవడమే లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ మంగళవారం తెలిపారు. ఆర్థిక స్థోమత లేని వారికి అన్ని విధాలా ఆదుకుంటామని, మహిళా సంఘాల ద్వారా ఎస్‌హెచ్‌జీ రుణాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 21,993 మందికి రూ.237 కోట్ల రుణాలు అందించినట్లు ఆయన వెల్లడించారు.

## మొంథా తుపాన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29**

అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసిన సీఎం వరి కోతల సమయంలో జాగ్రత్తలు.. ధాన్యం,పత్తి కొనుగోలుకేంద్రాల్లో ప్రత్యేకఏర్పాట్లు.. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలపై అధిక ప్రభావం–సీఎం.. లోతట్టు ప్రాంతవాసులను తరలించాలని సీఎం ఆదేశం.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలుచేపట్టాలి–రేవంత్... చెరువుల దగ్గర ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి... కాజ్‌వేలపై రాకపోకలను నిషేధించాలి–సీఎం... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి–సీఎం

## భద్రాచలం నుండి మారేడుమిల్లి మీదుగా రాజమండ్రి చేరుకునే ఘాట్ రోడ్డు మూసివేశారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29**

మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో గుట్టలపై నుండి మార్గమధ్యంలో రహదారులపై కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉండటంతో ఏ పి ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అత్యవసర సేవలకు మినహాయింపు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అలాగే పాపికొండలు పర్యాటకాన్ని కూడా తాత్కాలికంగా నిలిపివేశారు.

## కరీంనగర్‌లో భారీ అగ్నిప్రమాదం బట్టల షాపులో చెలరేగిన మంటలు



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 29**

కరీంనగర్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కపిల డ్రస్సెస్ షోరూమ్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో క్షణాల్లోనే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో బట్టల దుకాణంతో పాటు వినాయక ఎంటర్ప్రైజెస్, ఫొటోగ్రఫి షాపు, కెనాన్ ఫొటోగ్రఫి దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా కపిల దుకాణం యాజమాన్యానికి భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

## నేరం రుజువు కావడంతో 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష:ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కిరణ్ కుమార్

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**




కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె. కిరణ్ కుమార్ బుధవారం తీర్పు వెల్లడించారు. మాచర్ల యేసుబాబుకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించారు. రంగారెడ్డి జిల్లా ఎల్‌బీ నగర్‌కు చెందిన పిప్పళ్ల సుమంత ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. అతని అక్క రాజేశ్వరి,డోర్నకల్ మండలం చిక్కుడు గ్రామానికి చెందిన కొలిపాక అశోక్తో సుమారు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పాల్వంచ మండలం మంచికంటినగర్లో వారు నివాసం ఉంటూ జీవితాన్ని కొనసాగించారు. ఇటీవలి కాలంలో రాజేశ్వరి ఎదురింటి వ్యక్తి మాచర్ల యేసుబాబుతో ఫోన్‌లో తరచూ మాట్లాడుతుండటంపై భర్త అశోక్ అసహనం వ్యక్తం చేశాడు. పెద్దమనుషుల సమక్షంలో సర్దిచెప్పినా పరిస్థితి మారలేదు. 2019 నవంబర్ 5న అశోక్ తన భార్య రాజేశ్వరిని రాడ్‌తో తలపై కొట్టగా ఆమె తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయింది. అనంతరం అశోక్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై జె. ప్రవీణ్,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఎం. అబ్బయ్య, పి. నవీన్ దర్యాప్తు నిర్వహించి కోర్టుకు ఛార్జ్‌షీట్ సమర్పించారు. మొత్తం 16 మంది సాక్షులను విచారించిన అనంతరం కోర్టు యేసుబాబు నేరం రుజువైందని తేల్చింది. తీర్పు ప్రకారం, యేసుబాబు రూ.10,000 జరిమానా చెల్లించాలి. అందులో రూ.9,000 ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా చేసి, చనిపోయిన అశోక్ కుమారుడు కొలిపాక భీమ్ ప్రకాష్కు అప్పీల్ సమయం అనంతరం అందజేయాలని, మిగతా రూ.1,000 ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని కోర్టు ఆదేశించింది. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు వ్యవహరించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, డ్యూటీ ఆఫీసర్ పి.సి.జరుపుల రవిలు సహకరించారు.

## మొంథా తుఫానుపై ఆధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



అక్టోబర్ 29 మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లా అధికారులతో టెలికాన్ఫరేన్స్ నిర్వహించిన మంత్రి సీతక్క మొంథా తుఫాను నేపథ్యంలో తలెత్తే పరిణామాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) గారు ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో ఆమె మాట్లాడారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అత్యవసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు మరియు పశువుల కాపరులు తమ పశువులు, పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయరాదని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు తీర్చాలని సూచించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని మంత్రి సీతక్క కోరారు...

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల భవనాలకు కొత్త హంగులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29**




ప్రభుత్వ జూనియర్ కళాశాలల భవనాలు ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోవడం లేదు నిధుల కోసం సంబంధిత కళాశా లల ప్రిన్సిపాళ్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా నిధులు మంజూరుకాలేదు దీంతో ఇబ్బందులు పడుతూనే విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తూండగా అధ్యాపకులు పాఠాలు బోధిస్తున్నారు. ఏట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల మరమ్మతులకు నిధులు మంజూరు చేసింది. దీనికోసం రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలను కొత్త హంగులతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాలకు కొత్త రంగులు వేయనున్నట్టు ప్రకటించిం ది. ప్రయివేటు, కార్పొరేట్ కాలేజీల భవనాలు రంగులతోనే విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షిస్తా యి. కానీ ప్రభుత్వ జూని యర్ కాలేజీల భవనాలు వెలిసిపోయి ఉంటాయి. వాటిని చూడగానే ప్రవేశాలు పొందాలన్న అభిప్రాయం కలగదు. అర్హులైన అధ్యాప కులున్నా అందమైన భవనాలుండ వు. అందుకే ఎక్కువ మంది విద్యార్థులు ప్రయివేటు, కార్పొరేట్ కాలేజీల్లో చేరడా నికి మొగ్గు చూపుతారు. దీన్ని గమనించిన ఇంటర్ విద్యాశాఖ 429 ప్రభుత్వ జూనియర్ కాలేజీల భవనాలకు రంగులు వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇంటర్ విద్యా శాఖ సంచాలకులు ఎస్ కృష్ణ ఆదిత్య మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ఒకే రకమైన రంగు వేయాలని నిర్ణయించామని తెలిపారు. తెలుపు రంగు, చివరన నీలిరంగు ఉంటుందని స్పష్టం చేశారు. మైనర్ రిపేర్ల ఫండ్ నుంచి నిధుల ను వినియోగించాలని పేర్కొన్నారు. జిల్లా ఇంటర్మీ డియెట్ విద్యాశాఖ అధికా రులు డీఐఈవో, నోడల్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సి పాళ్లు అన్ని కాలేజీలకు రంగులు వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## డోర్నకల్ రైల్వేస్టేషన్లో భారీగా చేరిన వరద నీరు




**డోర్నకల్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29**

డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో భారీ వర్షానికి ట్రాక్‌లపై నిలిచిపోయిన వరద నీరు నిలిచిపోయిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్.

## తుఫాను బాధితులందరికీ సాయం అందించాలి : సిపిఎం

తాడేపల్లి : తుపాను బాధితులందలరికీ ప్రభుత్వం సహాయం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు కోరారు. తాడేపల్లి పట్టణంలోని ముగ్గురు రోడ్డు, పుష్కర కాలనీ, బోటు యార్డు తదితర పునరావాస శిబిరాలను, తుపాను ప్రభావిత ప్రాంతాలను బాబూరావుతోపాటు సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, ఇతర నాయకులు బుధవారం పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రభుత్వం వైపు నుండి అందుతున్న సహాయ సహకారాలపై అడిగారు. ఈ సందర్భంగా పునరావాస శిబిరాల్లోని వారు పలు అంశాలను సిపిఎం నాయకులకు చెప్పారు. వర్షాల కారణంగా తమ ఇళ్లలోకి నీరు వచ్చి నివాసానికి అనుకూలంగా లేవన్నారు. కొన్ని రోజులుగా పనులు చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది తుపాను బాధితులుగా ఉన్నప్పటికీ వారు శిబిరాలలోకి వస్తే తమ ఇళ్లలో ఉండే సామానుకు భద్రత లేదని శిబిరాల్లోకి వెళ్లలేకపోయామని చెప్పారు. ఇళ్లలో నీరు నిల్వ ఉండడంతో వాటిని తోడిపోసుకునే పనిలో ఇళ్లవద్ద వండాల్సి వచ్చిందని మరి కొంతమంది అన్నారు. మంగళగిరిలోని కొత్తపేట స్కూల్, తాడేపల్లిలోని పోలకంపాడు ప్రాథమిక పాఠశాల, తాడేపల్లి హైస్కూల్, సీతానగరం స్కూలు తదితర పునరావాస శిబిరాలను పుష్కర కాలనీ నివాస ప్రాంతాన్ని బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పునరావాస శిబిరాలలో తలదాచుకుంటున్న వారితోపాటు శిబిరాలలోకి రాలేకపోయినా తుపాను బాధిత పేదలందరికీ కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక పరిహారం, నిత్యావసర సరుకులు వెంటనే అందించాలని కోరారు.

# బాబా వేషంలో సర్కారీ టీచర్..! విద్యార్థుల్లో భయం...

## విద్యాలయంలో బాబామాదిరి వేషధారణ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం ఘటన



మహబూబాబాద్ జిల్లా: అక్టోబర్ 29:కురవి మండలం రాజోల్ గ్రామ ప్రభుత్వ హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ఒక ఉపాధ్యాయుడు తన విధుల్లో ఉండే సమయంలో బాబా మాదిరిగా చండి మాలలు, విభూతి, కమండలం, పొడవు గడ్డం, కాషాయపు వస్త్రాలు ధరించి స్కూల్‌కు రావడం స్థానికుల్లో తీవ్ర చర్చకు దారి తీస్తుంది.

ఉపాధ్యాయుడు ప్రతిరోజూ స్కూల్‌కు అదే వేషధారణతో హాజరవుతూ, తరగతుల్లో భయం, అయోమయం కలిగిస్తున్నట్లు విద్యార్థులు, తల్లి తండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు పిల్లలు భయంతో పాఠశాలకు రాకుండా పోతున్నారంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం, ఆ ఉపాధ్యాయుడు కురవి మండలం గుండ్రాతిమడుగు స్టేషన్ గ్రామానికి చెందినవారు. అక్కడ ఆయన స్వయంగా "కామాఖ్య దేవి శక్తి పీఠం" పేరుతో దేవాలయం నిర్మించి, "దేశంలో రెండవ కామాఖ్య శక్తి పీఠం" అంటూ ప్రచారం చేసుకుంటున్నాడు.

తనను "శ్రీ శ్రీ సిద్ధయోగి శివశక్తి ప్రతాప్‌నాథ్ స్వామీజీ" అని పిలిపించుకుంటూ, మొబైల్ నంబర్‌తో కలిపి రాజకీయ విజయం, ఆరోగ్యం, వివాహం, సంతానం వంటి సమస్యలకు పరిష్కారమని ప్రచారం చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

ఉద్యోగ సర్వీస్ రూల్స్ చట్టపరమైన కోణం

విద్యా శాఖ సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులు తటస్థత, మత నిరపేక్షత, వృత్తిపరమైన ప్రవర్తన పాటించాలి. గవర్నమెంట్ సర్వెంట్స్ కండక్ట్ రూల్స్,: 1964 ప్రకారం ఉద్యోగులు మత ఆధ్యాత్మిక ప్రచారం ఎక్కడ చేయరాదు. స్కూల్ లో అయితే విద్యార్థులలో భయం లేదా మత పరమైన ప్రభావం కలిగించే ప్రవర్తన నిషేధం. స్కూల్ ప్రాంగణంలో ఆధ్యాత్మిక, తాంత్రిక కార్యక్రమాలు నిర్వహించడం చట్ట విరుద్ధం అవుతుంది అనే విషయం ఈ మాస్టారుకి తెలియక పోవచ్చు...

తల్లిదండ్రుల అభ్యర్థన

స్కూల్ విద్యార్థుల మనసులపై ప్రతికూల ప్రభావం పడుతోందని, విద్యార్థులు చదువుపై దృష్టి కోల్పోతున్నారని, ఇలాంటి వ్యక్తిపై జిల్లా విద్యా శాఖ చర్య తీసుకోవాలని తల్లి దండ్రులు జిల్లా విద్యాధికారిని కోరుతున్నారు.

అధికారుల స్పందన

ఈ విషయం పై జిల్లా విద్యా శాఖ, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు తక్షణమే దర్యాప్తు చేపట్టి ఆ ఉపాధ్యాయుడిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

డీ. వై. గిరి సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్టు మహబూబాబాద్ జిల్లా సెల్ : 7013667743

# అతిగా స్నేహితులుని నమ్మాడు ప్రాణాలు తీసుకున్నాడు నమ్మిన స్నేహితులు తన పేరు మీద అప్పులు, లోన్లు తీసుకుని మోసం చేశారు..మోసం తట్టుకోలేక మత్తు ఇంజక్షన్లు తీసుకుని డాక్టర్ బలన్మరణం కి పాల్పడ్డాడు






కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 29

కరీంనగర్ స్నేహితులు తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వడం లేదని ఓ డాక్టర్ మానసిక ఆవేదనకు గురయ్యాడు. ఎన్నిసార్లు అడిగినా స్నేహితుల నుంచి సరైన స్పందన రాలేదు. అప్పులు మరింత పెరిగిపోయాయి.. చివరకు అప్పులు తీర్చలేమన్న బాధతో.. ఇంజక్షన్లు చేసుకుని.. డాక్టర్ ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది.

వివరాలు లోకి వెళితే

కరీంనగర్ జిల్లా నగునూరులోని ప్రతిమ వైద్య కళాశాలలో అనస్థీషియా పీజీ రెండో సంవత్సరం చదువుతున్న ఎంపటి శ్రీనివాస్ (42) అనే వైద్యుడు నుంచి.. కరీంనగర్ ప్రాంతానికి చెందిన వింజనురి కరుణాకర్ రూ. 1.50 కోట్లు, కిరణ్, కవిత, వెంకట నరహరి అనే ముగ్గురు స్నేహితులు రూ. 1.35 కోట్ల బ్యాంకు రుణం, బంజేరుపల్లికి చెందిన కుమారస్వామి తన వ్యాపారం కోసం రూ. 28 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఈ డబ్బులు తిరిగి చెల్లించడం లేదు. ఎన్నో సార్లు అడిగిన సరైన సమాధానం చెప్పడం లేదు

అంతేకాకుండా.. శ్రీనివాస్ బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేదం కష్టం గా మారింది. శ్రీనివాస్‌పై ఒత్తిడి తెచ్చిన బ్యాంకు అధికారులు.. అప్పు తీర్చాలంటూ అడిగారు. అప్పు తీసుకున్న వ్యక్తులు ఇవ్వమని అడిగితే, ఏం చేసుకుంటావో చేసుకోమని బెదిరించారు. స్నేహితుల తీరుతో తీవ్ర మనస్తాపం చెందిన శ్రీనివాస్.. బలవన్మరణానికి పాల్పడ్డాడు.. అనస్థీషియా ఇంజక్షన్ ను మోతాదుకు మించి వేసుకున్నాడు.

ఇంట్లో ఎవరు లేని సమయంలో అనస్థీషియా ఇంజక్షన్ వేసుకుని.. అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. ఆసుపత్రికి తరలించే లోపే చనిపోయాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# మొంథా తుఫానుపై ఆర్టీజీఎస్ కేంద్రంలో రెండో రోజు మంత్రి నారా లోకేష్ సమీక్ష.




ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29

వివిధ జిల్లాల్లో తుఫాను తీవ్రత, ఇప్పటివరకు జరిగిన నష్టంపై ఉన్నతాధికారులతో సమీక్షించిన మంత్రి.. తుఫాను వల్ల కలిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలు త్వరితగతిన రూపొందించాలని అధికారులను ఆదేశించిన లోకేష్.. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై అధికారులను ఆరా తీసిన మంత్రి.. క్షేత్రస్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించిన మంత్రి లోకేష్

# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యటనకు బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 29

హెలికాప్టర్ ద్వారా ఏరియల్ విజిట్ చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబబు బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో కొనసాగనున్న సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్ చిలకలూరిపేట, పర్చూరు, చీరాల, కోడూరు, నాగాయలంక మీదుగా ఓడలరేవు వరకు ఏరియల్ విజిట్ చేయనున్న సీఎంకోనసీమ జిల్లా, అల్లవరం మండలం ఓడలరేవులోల్యాండ్ అవనున్న ముఖ్యమంత్రి ఓడలరేవు నుంచి రోడ్డు మార్గాన ప్రయాణించి వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించనున్న ముఖ్యమంత్రి

# జెడ్పి సమావేశం వాయిదా

గుంటూరు: జిల్లా పరిషత్ సమావేశానికి కోరం లేకపోవడంతో మంగళవారం జరిగాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మొత్తం 57 మంది జెడ్‌పిటిసిలు, మరో 27 మంది ప్రజా ప్రతినిధులు హాజరు కావాల్సి ఉండగా కేవలం ఏడుగురు జెడ్‌పిటిసిలు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాత్రమే హాజరయ్యారు. కోరంఉండాలంటే27మందిసభ్యులుహాజరుకావాల్సిఉండగా8 మందే హాజరుకావడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా ప్రకటించారు. సమావేశం అనంతరం వైసిపి పక్షం నాయకుడు పిల్లి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో తిరిగి సమావేశం నిర్వహించాలని కోరారు. తుపాను ప్రభావం వల్ల అధికారులు వివిధ మండలాల్లో బిజీగా ఉన్నారని, పజా ప్రతినిధులు కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండటం వల్ల సమావేశానికి రాలేకపోయారని అన్నారు.

# జలదిగ్బంధంలో గురుకుల పాఠశాల తాడు సాయంతో విద్యార్థులు బయటకు




నల్లగొడజిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 29

నల్గొండమంగళవారం రాత్రి నుంచి తెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి దేవరకొండ మండలం కొమ్మపల్లిలో గురుకుల పాఠశాల జలదిగ్బంధంలో చిక్కుకుంది.

# మొంథా తుఫాన్ కారణంగా వేటకు వెళ్లకుండా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ సాయం.



అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 29

ఒక్కో మత్స్యకార కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం ఇవ్వాలని అధికారులకు సీఎం ఆదేశం. గత 5 రోజులుగా సముద్రంలో వేటకు వెళ్లక జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలను ఆదుకునేలా సీఎం నిర్ణయం.

# సమస్యలపై గళం ఎత్తితే కేసులా

ఏలూరు : సమస్యలపై గళం ఎత్తితే సమస్యలు పరిష్కారం కాకపోగా పోలీస్ కేసులు పెడతామనే బెదిరింపులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏలూరు నగరంలో చోటు చేసుకుంది. ఏళ్ల తరబడి పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి గురై భయంకరమైన గోతులతో అధ్వానంగా ఉన్న నిత్యం ప్రమాణాలు నిలయంగా మారిన వంగాయగూడెం కేన్సర్ ఆసుపత్రి రోడ్డును బాగు చేయాలని కోరుతూ మంగళవారం స్థానికులు ధర్నా చేశారు. ఇందుకుఏలూరు రూరల్ పోలీసులు ఆ ధర్నాకు నాయకత్వం వహించిన రామ్‌కుమార్ అనే వ్యక్తిని బుధవారం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఎన్నో ఏళ్లుగా వంగాయగూడెంలోని కేన్సర్ ఆసుపత్రి రోడ్డు వేయకపోవడంతో వర్షాలకు గోతులు పడి నిత్యం ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో స్థానికులు ఎన్నోసార్లు అధికారులకు, పాలకులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. దీంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మరింత అధ్వానంగా తయారై అడుగు బయట పెట్టలేని పరిస్థితిలో రోడ్డు ఉండటంతో మంగళవారం స్థానికులు రోడ్డు నిర్మాణం కోసం ధర్నా నిర్వహించారు. అయితే రూరల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నాను విరమింపజేసేలా చేయడమే కాకుండా ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగజేస్తున్నారంటూ కేసులు పెడతామని బెదిరించారు. అన్నట్లుగానే బుధవారం ఆ ధర్నాకు నాయకత్వం వహించిన రామ్‌కుమార్ అనే వ్యక్తి జూట్ మిల్ వంతెన వద్ద ఉన్న సాయిబాబా ఆలయం వద్ద ఉండగా రూరల్ పోలీసులు వచ్చి స్టేషన్‌కు రావాలని చెప్పి తీసుకెళ్లారు. తనను ఎందుకు తీసుకొచ్చారని అడగగా ఎస్ఐ లేరని, వచ్చాక మాట్లాడతారని, ధర్నా పేరుతో ప్రజలకు ఆటంకం కలిగించినందుకు తీసుకొవచ్చామని పోలీసులు చెప్పారు. దీంతో రాంకుమార్ తన స్నేహితులకు ఫోన్ చేయగా వారంతా స్టేషన్‌కు చేరుకుని తమ స్నేహితుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించగా పోలీసులు ఎస్ఐ వచ్చాక చెబుతారంటూ సమాధానం చెప్పారు. అంతేకాక వచ్చిన వారందరినీ వీడియో సైతం తీశారు. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న సిపిఎం నగర కార్యదర్శి రవికుమార్, నాయకులు గోపీ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తే కేసులు పెడతారా అంటూ పోలీసులను ప్రశ్నించారు.

# తెలంగాణలో పలు జిల్లాలో భారీ వర్షాలు?

## స్కూళ్లకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం

అమరావతి నివాస్ న్యూస్

అక్టోబర్ 29ఏపీని వణికిస్తున్న మొంథా తీవ్ర తుపాను మంగళవ రం రాత్రి బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది సమీపంలో తీరాన్ని తాకింది. తీరం దాటిన తరువాత బుధవారం ఉదయానికి తుపానుగా.. సాయంత్రంకు వాయుగుండంగా బలహీన పడుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

ఇదిలాఉంటే.. మొంథా తుపాను ఏపీలోనే కాకుండా తెలంగాణ జిల్లాల్లోనూ ప్రభావం చూపుతుంది. మంగళ వారం రాత్రి, బుధవారం తెల్లవారు జాము నుంచి హైదరాబాద్ నగరంలో వర్షం కురుస్తోంది. తుపాను ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షం పడుతోంది.

మంగళవారం వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేటలో అత్యధికంగా 4.2 సెం.మీ వర్షం కురిసింది. అయితే, బుధవారం తెలంగాణలోని మూడు జిల్లాలపై తుపాను ఎక్కువ ప్రభావం చూపు తుందని అధికారులు తెలిపారు.

తుపాను ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ములుగు,



భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఇవాళ అత్యంత భారీ వర్షాలు పడుతాయని ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్త మైంది. మరోవైపు.. భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ జిల్లాల్లోని స్కూళ్లకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

పిల్లల్ని బయటకు పంపిం చొద్దని తల్లిదండ్రులకు అధికార యంత్రాంగం సూచించింది. తుపాను దృష్ట్యా బుధవారం ఖమ్మం జిల్లాలో అన్ని విద్యాసంస్థల కు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్య విద్యాసంస్థ లకు జిల్లాలో నెలకొన్న తుఫాను, భారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా బుధవారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు.

# చంద్రబాబు దూరదృష్టితో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలతో మొంథా తూఫాను వల్ల జరిగే నష్ట తీవ్రతనునివారించగలుగారుతెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై వి బి రాజేంద్ర ప్రసాద్.





ఉయ్యూరు నివాస్ న్యూస్ అక్టోబర్ 29

ఈరోజు ఉయ్యూరు లోని జెడ్పీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన తుపాను పునరావాస కేంద్రాన్ని సందర్శించి తుపాను బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ , బాధితులకు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసిన వ్యాపారవేత్త దండమూడి కిషోర్ ని రాజేంద్ర ప్రసాద్ అభినందించారు.

ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ గత ఐదు రోజులుగా తుఫాను పరిస్థితులను సమీక్షిస్తూ అధికారులను ప్రజలను అనుక్షణం అప్రమత్తం చేసి తుఫాను వల్ల జరిగే తీవ్ర నష్టాన్ని నివారించగలిగారని ,ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడగలిగారని అన్నారు,ఇటువంటి విపత్కర పరిస్తితులలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండడం ఆంధ్ర రాష్ట్ర అదృష్టమని అన్నారు,తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని, అదేవిధంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ఇస్తుందని ,నిత్యవసర సరుకులు కూడా అందిస్తుందని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జంపన శ్రీనివాస్, సయ్యద్ అజ్మతుల్లా,దండమూడి కిషోర్,సాయి,అప్పలనాయుడు, పిల్ల వాసు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,మరియు,7,8 సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు,.

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి : రైతుసంఘం

తెనాలిరూరల్, పల్నాడు జిల్లా : తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతుసంఘం డిమాండ్ చేసింది. గుంటూరు జిల్లా తెనాలి మండలంలోని నేలపాడు, తేలప్రోలు, గోలిడొంక పొలాలను పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పాలపాడులో తుపాను ప్రభావంపై నాయకులు బుధవారం పరిశీలించారు. తెనాలి మండలంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, ఇతర నాయకులు పరిశీలించారు. ఇప్పటికే రెండు సార్లు వెద పద్ధతిలో నాట్లు వేశామని, కౌలు రూ. 30 వేలు ముందుగా కౌలు చెల్లించానని తెలప్రోలు గ్రామానికి చెందిన రైతు వేజెండ్ల రోశయ్య తెలిపారు. అప్పులు తెచ్చి పొలాలకు పెట్టుబడి పెట్టుబడి పెట్టామని నేలపాడు గ్రామానికి చెందిన రైతు ఏడుకొండలు కన్నీరుమున్నీరయ్యారు. ఎరువులను అధిక ధరలకు కొనుగోలుచేసి పెట్టుబడి పెట్టామని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని హయ్యర్‌పేట యువ రైతు వంపుగళ్ల సుమంత్ కోరారు. శివసాంబిరెడ్డి మాట్లాడుతూ పొట్టదశలో ఉన్న వరి 70 శాతం నేలకొరిగిందని, కొద్ది రోజుల్లో కోతకు సిద్ధంగా ఉన్న పంట నేలమట్టమైందని చెప్పారు.

# అనునిత్యం ప్రజలకు సేవలందిస్తున్న రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్





హనుమకొండ జిల్లా అక్టోబర్ 29 న్యూస్

రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి మీ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున, ఎవరూ వాటిని దాటే ప్రయత్నం చేయవద్దు. అలాగే, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేస్తూ

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు ఎవరైనా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేసి, నిరంతరం పర్యవేక్షణ జరిపేలా ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల లో వాగులు అధికంగా ఉన్నందున, ప్రజలను అప్రమత్తం చేసేందుకు, జిల్లా కలెక్టర్లను వివిధ శాఖలో ఉండే అధికారులను అధికారులందరితో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరాము. అధికారులతో పాటు ప్రజలకు అవగాహన కల్పించి, వారు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ పులి రాజు ఈరోజు గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీ వంగపహాడ్ డివిజన్ మొత్తంలో వివిధ కాలనీలో వర్షపు నీటితో ప్రవహిస్తున్న మున్సిపాలిటీ వారిచే వెంటనే పరిష్కరించి ప్రజల మధ్యలో ఉండి సేవ అందిస్తున్న కార్పొరేటర్ గా లావుడియా రవి నాయక్ ప్రజలందరూ ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కరెంటు లేనందువలన దగ్గర ఉండి సమస్యను పరిష్కరించి ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజల సమస్యలను తీరుస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజా సేవ అందిస్తున్న రవి నాయక్ గారికి ధన్యవాదాలు తెలుపుకున్న ప్రజలు వీరితోపాటు పులి రాజు గ్రామ ప్రజలు దగ్గర ఉండి చూసుకున్నందుకు వీరికి ధన్యవాదాలు తెలుపుకున్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్

# జిల్లా కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్

మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు నిత్యావసర సరుకులు అందించాలని ఆదేశం
తుఫాన్ నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచన
వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు పలు సూచనలు చేసిన ముఖ్యమంత్రి
టెలీ కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్

అక్టోబర్ 29 గత నాలుగైదు రోజుల నుంచి మొంథా తుఫాన్ విషయంలో సమర్ధవంతంగా వ్యవహారించి నష్టనివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు జిల్లా అడ్మినిస్ట్రేషన్‌తో సహా అంతా కలిసి టీమ్ గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇదే విధంగా పని చేస్తే... బాధిత ప్రజలకు మరింత ఊరట ఇవ్వగలం. తుఫాన్ వెలిసింది కాబట్టి... వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పేలా అధికారులు పని చేయాలి. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి. ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి.. వారికేమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. మొంథా తుఫాను వల్ల వివిధ విభాగాల్లో కలిగిన నష్టాన్ని అంచనా వేయాలి... కేంద్రానికి నివేదిక అందివ్వాలి. తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు వెంటనే అందించాలి... నిర్వాసితులను ఆదుకోవాలి. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల నష్టాన్ని చాలా వరకు నివారించగలిగాం. సచివాలయాలపై మైక్ అనౌన్స్‌మెంట్ సిస్టంను ఏర్పాటు చేసి కింది స్థాయి వరకూ ప్రభుత్వ ఇచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాం... ఇదొక నూతన విధానం తీసుకొచ్చాం తుఫాన్‌ను ఎవరూ నివారించలేరు... కానీ ముందు జాగ్రత్తలతో నష్టాలను నివారించగలుగతాం. కలెక్టర్లు, అధికారులు కంట్రోల్ రూమ్ లో కూర్చుని రియల్ టైం సమాచారం తెప్పించుకుని జాగ్రత్తలు తీసుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది బాగా పని చేశారు. చెట్లు కూలినా, విద్యుత్ వైర్లు తెగిపడినా యుద్ధప్రాతిపదికన తొలగించారు. అన్ని మున్సిపాలిటీల్లో డ్రెయిన్లు క్లీన్ చేయడం వల్ల కాలనీలను ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను కూడా పునరుద్ధరించేందుకు 10 వేలమందిని అందుబాటులో పెట్టుకున్నాం. నేడు మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుఫాన్ కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది... మన చర్యలతో ప్రభుత్వంపై భరోసా పెరిగింది.

# నిజమైన దీక్షా కాలం యొక్క అర్థం

## స్వామియే శరణమయ్యప్ప దీక్ష అంటే ఏమిటి?





హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29

అయ్యప్ప దీక్ష అనేది ఒక సాధన, ఒక ఆత్మ శుద్ధి యాత్ర.
ఇది కేవలం భోజన నియమం కాదు,
మన ఆలోచనల, మన ప్రవర్తనల శుద్ధీకరణకు మార్గం.
దీక్ష ప్రారంభమవుతుంది మాల వేసుకునే క్షణం నుండి,
ముగుస్తుంది శబరిమల యాత్రలో ఇరుముడి కట్టిన తర్వాత స్వామి దర్శనం తో.
మండల కాలం ం 48 రోజుల ఆధ్యాత్మిక ప్రయాణం
అయ్యప్ప దీక్షా కాలాన్ని చాలామంది "41 రోజుల దీక్ష" అని తప్పుగా భావిస్తున్నారు.
కానీ సనాతన సూత్రాల ప్రకారం,
మండల కాలం మొత్తం 48 రోజులు.
ఈ సంఖ్య యాదృచ్ఛికం కాదు ం
అది ఐదు మలయాళ మాసాల (Vrischikam to Makaram)
లెక్క ప్రకారం ఏర్పడింది.
అంటే:
41 రోజులు కాదు,
48 రోజులే అయ్యప్ప మండల దీక్ష సరిగా పాటించవలసిన కాలం.
తప్పుదారులు ం చైతన్య భ్రాంతి
ఇప్పట్లో కొంతమంది గురుస్వాములు లేదా భక్తులు
తమ సౌకర్యానుసారం దీక్ష కాలాన్ని తగ్గిస్తున్నారు:
"నాకు సమయం లేదు" అని 11 రోజులు, 21 రోజులు, లేదా 41 రోజులు మాత్రమే పాటిస్తున్నారు.
42వ రోజు ఇరుముడి కట్టడం వంటి ఆచారాలు చేస్తున్నారు.
ఇది పవిత్ర దీక్షకు విరుద్ధం,
అయ్యప్ప స్వామి ఆదేశాల పట్ల అవమానం.
ధర్మ సూత్రం చెబుతుంది:
"కాలానుసారమాచరిత ధర్మః,
కాల విరుద్ధం పాపమవుతుంది."
అంటే ం కాలం (సమయ పరిమితి) తప్పితే ఆచారం యొక్క ఫలితం కూడా తగ్గిపోతుంది.
అందుకే అయ్యప్ప దీక్షలో కాలం అనేది ప్రధాన పాత్రధారి.
సనాతన ధర్మం ప్రకారం సూత్రం:
1?? మాల వేసుకోవడం అంటే మండల దీక్ష ప్రారంభం.
2?? దీక్ష కాలం 48 రోజులే, అది మండల కాలం అంతా కొనసాగాలి.
3?? 48 రోజులు పూర్తయిన తర్వాతే ఇరుముడి కట్టడం, యాత్ర, స్వామి దర్శనం జరగాలి.
దీని కంటే తక్కువ రోజులు పాటించడం అనేది
ఆచార భ్రంశం ం భక్తి పవిత్రతను దెబ్బతీసే చర్య.
భక్తులకు స్పష్టమైన విజ్ఞప్తి
మీకు సమయం లేకపోతే,
అయ్యప్ప మాల వేయకపోవచ్చు ం అది తప్పు కాదు.
కానీ మాల వేసి,
"11 రోజులదీ, 21 రోజులదీ సరిపోతుంది" అని చెప్పడం మాత్రం తప్పు.
అది అయ్యప్ప మాలను అపవిత్రం చేయడం,
దీక్ష మహిమను అవమానించడం.
మాల వేయకముందు ఆలోచించండి
మాల వేయడం అంటే మీరు స్వామి రూపం అవ్వడం.
దీక్ష అంటే మీరు "నేను కాదు ం స్వామి మాత్రమే" అనే స్థితికి చేరడం.
ఆ స్థితి 48 రోజుల కాలంలోనే ఏర్పడుతుంది.
అందుకే కాలం పూర్తి కాకుండా దీక్ష పూర్తి కాదు.
వేమన వాక్య స్ఫూర్తితో:
"ఆచారమునే గౌరవించు వాడికి దేవుడు సన్నిహితుడు."
నిజమైన అయ్యప్ప భక్తుడు అనేది
దీక్షను తగ్గించుకునేవాడు కాదు,
దానిని గౌరవంగా, సంపూర్ణంగా ఆచరించేవాడు.
తుది సంకల్పం
భక్తులారా
మన భక్తిని శోభగా చూపించకండి, శ్రద్ధగా నిలుపుకోండి.
మన స్వామి మనలో ఉంటాడు ం
మన నియమనిష్టలో, మన శుద్ధిలో, మన సహనంలో.
స్వామియే శరణమయ్యప్ప!
48 రోజుల దీక్ష ం సాక్షాత్తు స్వామి సాక్షాత్కారానికి మార్గం.
దానిని అపవిత్రం చేయొద్దు, పరిరక్షించండి.

# మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ సంఘాల నేతలు





హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఈ రోజు వివిధ మైనారిటీ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి మైనారిటీలకు సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో మంత్రి డా. వివేక్ వెంకటస్వామి కీలక పాత్ర పోషించారు. మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, వారి అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైనారిటీ నేతలకు నమ్మకమిచ్చారు. డా. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మైనారిటీ సంఘాల ప్రతినిధులు రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఫహీం ఖురేషి మరియు పలు మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మంత్రి డా. వివేక్ వెంకటస్వామి కార్యాలయం

# శిల్పకళా వేదిక, మాధాపూర్





హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 29

హైదరాబాద్ బేగంపేట్ లోని ప్రముఖ విద్యాసంస్థ గీతాంజలి స్కూల్ వార్షిక వేడుక "ఆరోహణ లెగసీ టు లైట్" కార్యక్రమంలో ఈ రోజు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. గత 40 ఏళ్లుగా విద్యారంగంలో గీతాంజలి స్కూల్ సాధించిన విజయాలను కొనియాడిన ఎంపీ "విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సమాజ సేవ, దేశాభివృద్ధి పట్ల బాధ్యతతో ముందుకు సాగాలి" అని విద్యార్థులను ప్రోత్సహించారు. తరతరాల విద్యార్థులను తీర్చిదిద్దిన గురువుల కృషి, పాఠశాల యాజమాన్యం నిబద్ధతను ఎంపీ అభినందించారు. విద్యతో పాటు విలువలపై దృష్టి పెట్టినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్‌పర్సన్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ గడ్డం వంశీకృష్ణ కార్యాలయం

# తుపాన్ బాధితులను ఆర్థికంగానూ ఆదుకోవాలి

ఏలూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి తుపాన్ పునరావాస కేంద్రాల్లోని ప్రజలు ఉపాధి కోల్పోయినందువల్ల ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా రోజువారి కూలి లెక్కించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. సిపిఎం బృందం బుధవారం స్థానిక కస్తూరిబా హైస్కూల్, తంగెళ్లమూడి మసీదులో ఉన్న పునరావాస కేంద్రాలను సందర్శించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తంగెళ్లమూడి మసీదు పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులంతా టిడ్కో ఇళ్ల కోసం డబ్బు చెల్లించిన వారేనని, రూ.50 వేలు అప్పు చేసి ప్రభుత్వానికి చెల్లించినా లబ్ధిదారులకు ఇల్లు అందజేయలేదన్నారు. సరైన ఇంటి సదుపాయం లేనందు వల్ల చిన్నపాటి వర్షానికి సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రభుత్వం భోజనం, టిఫిన్ ఏర్పాట్లు బాగానే చేసినప్పటికీ ఆర్థికంగా కూడా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పేదల కోసం మసీదును పునరావాస కేంద్రానికి ఇచ్చిన నిర్వాహకులను అభినందించారు. సిపిఎం కార్యాలయాలను పునరావాస కేంద్రాలకు ఇచ్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, అధికారులు ఉపయోగించుకోవాలని కోరారు. కరోనాకాలంలో సిపిఎం కార్యాలయాలను ఐసోలేషన్స్ కేంద్రాలుగా మార్చామని గుర్తు చేశారు. రోడ్ల పక్కన వినాయక విగ్రహాలు తయారు చేసేందుకు వచ్చిన రాజస్థాన్ వలస కూలీలను అధికార పార్టీ కార్యకర్తలు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు వాపోయారన్నారు. ఉపాధి కోసం వలస వచ్చిన పేదలను దోపిడీ చేయడం సరికాదని హితవు పలికారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పంపన రవికుమార్, నేతలు ఎం.ఇస్సాక్, జె.గోపీ, మీసాల సత్యం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. జీలుగుమిల్లి: తుపాన్ బాధితులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల కన్వీనర్ సిరిబత్తుల సీతారామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వసతి గృహం.. సమస్యలు అనేకం

నివాస్ న్యూస్ ప్రతినిధి




చింతలపూడి : చింతలపూడి మండలం యర్రగుంటపల్లి గ్రామంలోని ఎపి బాలుర బిసి వసతి గృహంలో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉంది. సరైన వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క పక్క మరుగుదొడ్లు లేక, మరో వక్క నిండిపోయిన మరుగుదొడ్ల నుంచి వచ్చే దుర్వాసనతో, దోమలతో విద్యార్థులు అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఐదు మరుగుదొడ్లలో మూడు దారుణమైన పరిస్థితిలో ఉన్నాయి. ఒక్కటి పూర్తిగా నిండిపోయింది. నిండిపోయిన మరుగుదొడ్డి నుంచి దుర్వాసన వస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. బెడ్స్ లేకపోవడంతో కటిక నేల మీద పడుకుంటున్న పరిస్థితి. వసతి గృహంలో కిటికీలకు చెదలు పట్టింది. దోమల మెస్ లేకపోవడంతో రాత్రిపూట దోమలు విద్యార్థుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.వసతి గృహంలో దాదాపు 35 మంది విద్యార్థులు ఉన్నారు. వసతి గృహం పెంకుటిల్లు కావడంతో గట్టిగా వర్షం వస్తే పైనుంచి నీరు కారడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా బయట తిరగడానికి కూడా వీలు లేకుండా వర్షపు నీరు నిల్వ ఉంటుంది. డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఇటీవల వర్షాలకు ప్రహరి కూలిపోవడంతో అడ్డంగా గ్రీన్ క్లాత్ కట్టారు. ప్రస్తుతం వసతి గృహానికి నెలకు రూ.24 వేలు అద్దె చెల్లిస్తున్నారు.